క్లుప్తంగా

ఆర్థిక సాయం



వాజేడు: మండల పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అక్కి శెట్టి ఏసు అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్ల కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.8వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాయం జానకి రమణ, లక్ష్మీ నారాయణ, గిరిబాబు, నాగరాజు, ముత్తయ్య, కేదారేశ్వర్, శ్రీను తదితరులు ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం



వాజేడు: మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో ఉరి వేసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం గ్రామానికి చెందిన కుర్సం సోమరాజు మద్యం మత్తులో నిత్యం కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండేవాడు. ఈక్రమంలో శనివారం మద్యం సేవించొద్దని కుటుంబ సభ్యులు మందలించడంతో మద్యం మత్తులో ఉరివేసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో వెంకటాపురం వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గ్రామాల్లో ఫీవర్ సర్వే

కన్నాయిగూడెం: మండలంలో వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో ఫీవర్ సర్వే చేపట్టారు. శనివారం డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో సిబ్బంది సర్వాయి, చింతగూడెం, గొత్తికోయ గ్రామాల్లో మలేరియా, ఫీవర్ సర్వే చేశారు. సర్వేలో భాగంగా మలేరియాకు చెందిన లార్వాలను గుర్తించినట్లు తెలిపారు. ఇంటి పరిసరాల్లో దోమలు నిల్వ ఉండేందుక ఉనువైన మురుగు నీటిని తొలగించినట్లు అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య తెలిపారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజయ్ కుమార్, నర్సింహారావు, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎన్ఎం ఊర్మిల, తదితరులు పాల్గొన్నారు

ప్రమాణ స్వీకారం



వెంకటాపురం(కె): నూగూరు వ్యవసాయ కమిటీ డైరెక్టర్లుగా మండలానికి చెందిన యాలం సాయి, పాయం వెంకట్రామయ్య ఎన్నికయ్యారు. కాగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాయలంలో వీరు ప్రమాణ స్వీకారం చేశారు.

గుడుంబా తాగి యువకుడి మృతి

కన్నాయగూడెం : గుడుంబా తాగి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని సర్వాయిలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నల్లె బోయిన ప్రభాకర్ (29) కొంతకాలంగా గుడుంబాకు బానిసయ్యాడు. నిత్యం గుడుంబా తాగుతూ అనారోగ్యానికి గురయ్యాడు. అయినా మానకుండా తాగుతూ శుక్రవారం మృతి చెందాడు. కాగా, అదే గ్రామంలో మరో వ్యక్తి కూడా గుడుంబా తాగి మృతి చెందినట్లు వారు తెలిపారు. మండలంలో గుడుంబా ఏరులై పారుతోందన్నారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే నిర్మూలించాలని వారు కోరారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

రేగొండ: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాఠశాలలో రిటైర్డ్ టీచర్ రాఘవులు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి, సర్టిఫికెట్ ఫైల్స్ అందజేశారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు నగదు పురస్కారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ.. రాఘవులు పాఠశాలలోని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, నగదు ప్రోత్సాహకం అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్, సంధ్యారాణి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాధాకృష్ణ, సునీత, శారద, జ్యోతి, గీత తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభం కాని 'ఇళ్లు'



గోతుల దశలో ఉన్న నమూనా ఇంటి నిర్మాణ పనులు



రాచపల్లి గ్రామంలో ఇంటి నిర్మాణం కోసం పోసిన ముగ్గు

- రెండు నెలలుగా ముందుకు సాగని ఇందిరమ్మ ఇళ్ల పనులు
- పునాది దశలోనే నమూనా ఇంటి నిర్మాణం

వెంకటాపురం(కె): మండల పరిధిలోని రాచపల్లి జీపీని మోడల్ పంచాయతీగా అధికారులు ఎంపిక చేశారు. మోడల్ పంచాయతీలోనే ఇళ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసి ఇళ్లు మంజూరు చేశారు. కాగా రాచపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ముందుకు సాగడం లేదు. ఇళ్లు మంజూరై రెండు నెలలు కావస్తున్నా నేటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. మండల కేంద్రంలో నమూనా ఇంటిని నిర్మించి దాని మాదిరిగా లబ్ధిదారులక ఇళ్ల నిర్మాణాలు చేపడతామని అధికారులు చెప్పినా.. పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది.

గోతుల దశలోనే..

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణం చేయాలని అధికారులు ముగ్గు పోశారు. ఆ తర్వాత ముగ్గు పోసిన నెల రోజులకు పనుల్లో భాగంగా గోతులు తీసి వదిలేశారు. కానీ, రెండు నెలలు పూర్తి కావస్తున్నా నమూనా ఇంటి నిర్మాణపనులను మాత్రం అధికారులు ఇప్పటి వరకు చేపట్టలేదు. నమూనా ఇంటి నిర్మాణ పనులే నత్తనడకన సాగుతుంటే మోడల్ పంచాయతీలో ఇళ్ల నిర్మాణ పనులు అధికారులు ఎప్పుడు ప్రారంభిస్తారోనని ప్రజలు చర్చించుకోవడం కొసమెరుపు.

రాచపల్లిలో 70 ఇళ్లు మంజూరు

మండల పరిధిలోని రాచపల్లి పంచాయతీని మోడల్ పంచాయతీగా ఎంపిక చేసి 70 ఇందిరమ్మ ఇళ్లను అధికారులు మంజూరు చేశారు. గ్రామంలో నిబంధనల ప్రకారం ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యతనిచ్చారు. పూరి గుడిసె, రేకుల షెడ్లు ఉండి సొంత స్థలం ఉన్నవారికి రెండో ప్రాధాన్యత, మట్టి గోడలు, పెంకుటిల్లు ఉన్న వారిని వరుస క్రమంలో ఎంపిక చేసి 70 ఇళ్లను మంజూరు చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయాన్ని నాలుగు విడతల్లో అందజేస్తామని చెప్పారు. కాగా, రాచపల్లి గ్రామంలో మంజూరైన 70 ఇళ్ల నిర్మాణ పనులు రెండు నెలలు కావస్తున్నా ప్రారంభం కాలేదు.

పనులు చేపడతాం



రాచపల్లి మోడల్ పంచాయతీలో 70 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. ప్రస్తుతం మూడు ఇళ్లకు గోతులు తీశారు. 58 ఇళ్లకు ముగ్గులు పోయిస్తున్నాం

\- రాజేంద్ర ప్రసాద్, ఎంపీడీఓ

కాన్షీరాం ఆశయాలు కొనసాగించాలి



కాన్షీరాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ములుగు: ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షుడు పోరిక శామల్ నాయక్ ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దళిత, బహుజన మైనార్టీలు 90 శాతం ఉన్నప్పటికీ రాజ్యాధికారం అగ్రవర్ణాల చేతుల్లోకి వెళ్లిందని అన్నారు. దళితులు, బహుజన వర్గాలను వృత్తులకే పరిమితం చేశారని అన్నారు. అంబేడ్కర్ అందించిన ఓటు అనే ఆయుధంతో దళిత, బహుజన వర్గాలు ఉద్యమం చేసి రాజ్యాధికారం సాధించుకోవాలని సూచించారు. కాన్షీరాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, పెరిక సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున్, లంబాడీ న్యాయ వేదిక నాయకులు బాలాజీ నాయక్, మాల మహానాడు నాయకులు గుండాల నర్సయ్య, బుచ్చన్న తదితరులు ఉన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ



భిక్షపతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కన్నాయిగూడెం: గుర్రేవుల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు కూనమల్ల భిక్షపతి అదే పాఠశాలకు సౌండ్ సిస్టంను బహూకరించారు. శనివారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వీడ్కోలు పార్టీ కార్యక్రమానికి హాజరై సౌండ్ సిస్టం అందజేశారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగ పాపయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు జమున, శ్యాంసుందర్, కవిత, రవీందర్, రమేష్, కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



సాయి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు శనివారం పరామర్శించారు. వాడగూడెంలో మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వాసం కృష్ణమూర్తి కుమారుడు చరణ్, కొత్తమల్లూరు గ్రామ మహిళా అధ్యక్షురాలు పెనుగుర్తి సరిత మేనమామ పుణ్యం గోవర్ధన్, కమలాపురం గ్రామానికి చెందిన తలపనేని పద్మారావు తిరుమలరావు తండ్రి తలపనేని రాఘవయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరిమర్శించారు. బాలన్నగూడేనికి చెందిన దన్నూరి సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామిర్శంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కటుంబాలకు బీఆర్‌పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, కాకుకలమర్రి ప్రదీప్‌రావు, మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాబబోయిన నరెందర్, కొమరం ధనలక్ష్మి, చిట్టిమళ్ల సమ్మయ్య, యగ్గడి అర్జున్ పూజారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన సామగ్రి

వాజేడు: మండల పరిధిలోని పాయబాటల గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రేకుల ఇల్లు దగ్ధమైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం సంఘటన వివరాలిలా ఉన్నాయి. పాయబాట గ్రామానికి చెందిన పుష్పవతికి చెందిన రేకుల ఇంట్లో విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయని తెలిపారు. గమనించిన గ్రామస్తులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా.. ఫలితం లేకుండా పోయింది. ఈ ప్రమాదంలో దుస్తులు, సర్టిఫికెట్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయని తెలపారు. సుమారు రూ.1.5లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. హెచ్ఎం సోలం కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్ఎం కృష్ణయ్య బహుమతులు అందజేశారు.

కారుణ్య నియామక ఉత్తర్వుల అందజేత



కారుణ్య నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగులతో అధికారులు

భూపాలపల్లి అర్బన్: ఏరియాలోన సింగరేణి కారుణ్య నియమాక పద్ధతిలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శనివారం నియామక పత్రాలు అందజేశారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో జీఎం రాజేశ్వర్‌రెడ్డి 26మందికి నియామక పత్రాలు అందజేశారు. సంస్థ అభివృద్ధికి క్రమశిక్షణతో పనిచేయాలని జీఎం సూచించారు.

యువత మత్తు పదార్థాలకు బానిసకావొద్దు

- ములుగు డీఎస్పీ నలువాల రవీందర్



పాత నేరస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్



తనిఖీ చేయించుతున్న ఎస్సై కమలాకర్

వెంకటాపురం(ఎం): యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని పాత నేరస్తులు, అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. సమాజానికి హాని చేసే మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వెంకటాపూర్‌ను గంజాయి రహిత మండలంగా తయారు చేసుకోవాలన్నారు. గంజాయి నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో మత్తు పదార్థాల నిర్మూలనకు ×యాంటీ డ్రగ్స్ వారియర్స్₹ పేరుతో కమిటీలు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు హాని కలిగించే గంజాయి, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల రవాణా గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని పాత నేరస్తులపై సస్పెక్టెడ్ వ్యక్తులపై ఎప్పటికీ నిఘా ఉంటుందన్నారు. మండలంలో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలచే తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వెల్తుర్లపల్లి క్రాస్‌కు చేరుకొని రోడ్డు సెఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశమై ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సభ్యులకు డీఎస్పీ వివరించారు. కార్యక్రమంలో ములుగు సీఐ శంకర్, ఎస్సై జక్కుల సతీష్ పాల్గొన్నారు.

నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో తనిఖీలు

గోవిందరావుపేట: మండల వ్యాప్తంగా ప్రధాన కూడలిలో, పెద్ద షాపుల్లో నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో శనివారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. మండల పరిధిలోని పస్రా గోవిందరావుపేట గ్రామాల్లోని బస్టాండ్, చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు, దోపిడిల చిక్కుముడులను విప్పడానికి గంజాయి, డ్రగ్స్, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రేగొండ : పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. శనివారం కొత్తపల్లిగోరి మండలంలోని కొత్తపల్లి (బి) గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో రుద్రారపు ప్రియాంక ఆధ్వర్యంలో బాలింతలకు శీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ ... మహిళల ఆరోగ్య రక్షణ కోసం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిశువుకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని, ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి లబ్ధిదారులు అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.

మేడిపల్లి అడవిలో కార్చిచ్చు..



అడవిలో అంటుకున్న మంటలు

కాటారం: మండలంలోని మేడిపల్లి సమీపంలో గల అటవీప్రాంతంలో బుధవారం రాత్రి కార్చిచ్చు చెలరేగింది. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని అడవిలో కొంత భాగం మంటలు వ్యాపించాయి. చెత్తతోపాటు చిన్న చిన్న చెట్లు మంటల్లో కాలిపోయాయి. మంటలు భారీగా విస్తరించడంతో అటువైపు వెళ్లిన వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని బ్లోయర్ల సాయంతో మంటలు ఆర్పారు.

నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు

- ప్రిన్సిపాల్ రేణుక



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రేణుక

ఏటూరునాగారం: నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కుగా భావించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు భారత ప్రభుత్వం అందించిన వినియోగదారుని హక్కులు, ప్రపంచ వినియోగదారుల ప్రాముఖ్యత, 2025 సంవత్సరం థీమ్ ×సుస్థిరమైన జీవనశైలికి ఒక న్యాయపరమైన పరివర్తన₹ అనే అంశాలపై వివరించారు. అలాగే నేటి సమాజంలో వినియోగదారులు ఎలా మోసపోతున్నారో తెలియజేశారు. ప్రపంచ వినియోగదారుల కార్యక్రమం ప్రాముఖ్యత, వినియోగదారులు పొందాల్సిన న్యాయపరమైన ఆరు హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, కనిఫ్ ఫాతిమా, సంపత్, మున్ని, రమేష్, జీవవేణి, సుమలత, భావన, అభిలాష్, రాజశేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

మిర్చి తోటల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్



కూలీలకు జాగ్రత్తలు వివరిస్తున్న వైద్య సిబ్బంది

వాజేడు: మండల పరిధిలోని చెరుకూరు గ్రామ సమీపంలోని మిర్చి తోటల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమాన్ని వైద్యాధికారి నవీన్, వైద్య సిబ్బందితో శనివారం కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్చితోటల్లో పనులు చేస్తున్న వలస కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీటిలో ఎంత మోతాదులో కలుపుకొని తాగాలని విషయాన్ని బాటిల్‌లో కలిపి చూపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

శివాలయం ఆవరణలో స్వచ్ఛ భారత్



చెత్తను తొలగిస్తున్న యువకులు

వాజేడు: మండల కేంద్రంలోని శివాలయం ఆవరణ, పరిసర ప్రాంతాల్లో వాజేడు యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం ఆవరణలో ఉన్న చెత్త చెదారం తొలగించడంతోపాటు పిచ్చి మొక్కలు, పెద్ద చెట్లను తొలగించారు. కార్యక్రమంలో ఓలేటి పవన్, మాసారపు ఆశోక్, ఎస్‌కే సన్ని, బద్దెల నాగేంద్ర, దేవులపల్లి హరిబాబు, ముత్తాల చందు, తంగేళ్లపల్లి సిద్దు, చింత శ్యామ్‌ల, పోలిసెట్టి రోహిత్, ఓలేటి జయరాజ్ తదితరులు ఉన్నారు.

'ఎస్సీ వర్గీకరణ చేస్తేనే ఉద్యోగులకు న్యాయం'



దీక్షలో పాల్గొన్న నాయకులు

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎస్సీ వర్గీకరణ చట్టం చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టి మాదిగ, ఉప కులాలకు అన్యాయం చేసే విధంగా చూస్తుందని వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) అధ్యక్షులు బానోత్ బద్రునాయక్, ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్దన్ అన్నారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులతో చేపట్టిన దీక్షలో గిరిజన సంఘం, ఆదివాసీ సంఘం నాయకులు శనివారం మద్దతు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ రేవంత్ రెడ్డి మాదిగలపై కక్ష సాధింపుగా ఉన్నారని అన్నారు. ఉద్యోగాల విషయంలో ఇప్పటికైనా వెనుకకు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వావిలాల స్వామి, జాషువ, లక్ష్మీకాంత, అనసూర్య, సురేష్, సతీష్ పాల్గొన్నారు.

బుట్టాయిగూడెంలో గ్రంథాలయం ఏర్పాటు



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న కవితా రెడ్డి

కన్నాయిగూడెం: మారుమూల గ్రామల నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యతోపాటు సరైన పుస్తకాలు అందాలనే సంకల్పంతోనే మారుల గ్రామాల్లో జేడీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ కవితా రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బుట్టాయి గూడెం గ్రామ పంచాయతీ లో జేడీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాళోజీ పేరుతో సుమారు లక్ష రూపాయల వ్యయంతో బుక్స్ ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కన్వీనర్ కవితా రెడ్డి శనివారం ప్రాంభించారు. కార్యక్రమంలో కావిరి నర్సింహారావు, దశంతరావు, వెంకటయ్య, గ్రామ కార్యదర్శి ప్రవీన్, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.